Eenadu                                                                                  Dt 28




మెట్రో రైలు





ఆర్టీసీ



**మెట్రో, ఆర్టీసీ, ఎంఎంటీఎస్.. అన్నింటికీ ఒకటే కార్డు**

# అత్యాధునికం... బహుముఖం!

ఈనాడు, హైదరాబాద్

నగరానికో కార్డు... అవును ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందిన నగరాలన్నింటికీ ఒక ప్రత్యేకమైన కార్డు ఉంది. వేర్వేరు పేర్లతో ఉన్న ఈ కార్డు అక్కడి బస్సు, రైలు, మెట్రో, ట్రామ్, క్యాబ్ ఇలా అన్నింట్లోనూ చెల్లుబాటు అవుతోంది. జేబులో నగదు లేదని.. టిక్కెట్‌కు సరిపడా చిల్లర లేదని దిగులే లేదక్కడ. హైదరాబాద్‌లోనూ అన్ని రవాణా సాధనాల్లో చెల్లుబాటయ్యేలా 'మెట్రో స్మార్ట్ కార్డు' రాబోతోంది. నగదు రహిత లావాదేవీలపై చర్చ జరుగుతున్న తరుణంలో అధునాతనంగా ఈ కార్డును తీసుకొచ్చేందుకు హెచ్ఎంఆర్, ఎల్ అండ్ టీ వేర్వేరు బ్యాంకులు, సంస్థలతో చర్చలు సాగిస్తున్నాయి. మెట్రో ప్రారంభంతోనే ఇది రాబోతోంది.

వచ్చే ఏడాది ప్రారంభం కాబోతున్న హైదరాబాద్ మెట్రోరైలులో ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేలా టికెటింగ్ వ్యవస్థలో అంతర్జాతీయ ప్రమాణాలను పరిచయం చేయబోతున్నారు. కాంటాక్ట్‌లెస్ స్మార్ట్‌కార్డు ఆధారితంగా పనిచేసేలా ఆటోమెటిక్ ఫేర్ కలెక్షన్ వ్యవస్థను ఇప్పటికే స్టేషన్లలో ఏర్పాటు చేశారు. దక్షిణ కొరియాకు చెందిన సామ్‌సంగ్ డాటా సిస్టమ్స్ ఇండియా సంస్థకు ఈ బాధ్యతను అప్పగించారు. స్మార్ట్‌ఫోన్ల రాకతో కార్డుల అవసరం తగ్గిపోతుంది. చరవాణి ద్వారా పనిచేసేలా నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్(ఎన్ఎఫ్‌సీ) వ్యవస్థను అనుసంధానించారు. బ్యాంకులు, ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్ ఇలా ఎక్కడైనా రీఛార్జి చేసుకోవచ్చు. మెట్రోలోనే కాకుండా ఆర్టీసీ, ఎంఎంటీఎస్ వంటి రవాణా సాధనాలతో పాటూ 16 చోట్ల చెల్లుబాటయ్యేలా సంప్రదింపులు జరుగుతున్నాయి. పార్కింగ్, మెట్రో గో రౌండ్(షటిల్) బస్సులు, క్యాబ్స్, ఆటో, సైకిల్‌కు ఇలా అన్నిచోట్లా కార్డును ఉపయోగించవచ్చు.

**చిల్లరే.. రూ. కోట్లలో..**

ప్రస్తుతం నగరవాసులు ప్రయాణ అవసరాల కోసం రూ.5 కోట్ల వరకు నిత్యం నగదు ఉపయోగిస్తున్నారు. ఆర్టీసీ రోజువారీ వసూళ్లు రూ.2.5 కోట్ల వరకు ఉంటుంది. ఎంఎంటీఎస్, ఆటోలు, పార్కింగ్, క్యాబ్‌లు ఇలా ఎక్కడికెళ్లినా చిల్లర నగరవాసులకు పెద్ద సమస్యగా మారింది. తగినంత చిల్లర చేతిలో లేక కొన్నిసార్లు ప్రయాణికులు అవమానానికి గురవుతున్నారు. ఇటువంటి ఇబ్బందులను కార్డు దూరం చేయనుంది.

**మార్పులను అందిపుచ్చుకుంటూ...**

ప్రజా రవాణాకు సంబంధించి అన్ని చోట్లా చెల్లుబాటయ్యేలా మెట్రో స్మార్ట్ కార్డు పని చేస్తుంది. మేం ప్రకటించినప్పటికీ ఇప్పటికీ సాంకేతికతలో ఎన్నో మార్పులు వచ్చాయి. ప్రస్తుతం నోట్లు రద్దు అయ్యాయి. నగదు వినియోగానికి ప్రత్యామ్నాయంగా మెట్రోకార్డు ఉపయోగించేలా చర్చలు జరుగుతున్నాయి. దీనిపై త్వరలోనే స్పష్టత వస్తుంది.

– ఎన్వీఎస్‌రెడ్డి, ఎండీ, హెచ్ఎంఆర్






**న్యూయార్క్‌లో..**

ఇక్కడ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ ప్రజలకు వేర్వేరు రవాణా సదుపాయాలను కల్పిస్తోంది. 84 లక్షల నగర జనాభాకు బస్సు, సబ్‌వేస్(మెట్రో), రైల్ ప్రయాణం అందుబాటులో ఉంది. వీటన్నింటిలోనూ 1990 నుంచే ఒకే కార్డు చెల్లుబాటు అయ్యేలా మెట్రోకార్డును ప్రవేశపెట్టారు. అన్ని రవాణా సదుపాయాలను దీంతో అనుసంధానం చేశారు.



**ప్యారిస్**

ఇక్కడ ప్రజా రవాణాను ప్రయాణికులు ఎక్కువగా ఉపయోగించుకుంటారు. బస్సులు, మెట్రో, ట్రామ్‌వే, లైట్‌రైల్ రూపంలో వేర్వేరు రవాణా సాధనాలు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ అన్నింట్లో చెల్లుబాటయ్యేలా 'కామన్ ఆరెంజ్ కార్డు'ను 1975 నుంచి వినియోగిస్తున్నారు.


గ్రేటర్ జనాభా: సుమారు కోటి


ఆర్టీసీలో రోజూ ప్రయాణికులు: 33 లక్షల మంది

ఎంఎంటీఎస్‌లో ప్ర... ణించేవారు: 1.70 ...